www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 74 | సోమవారం | 06, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా?

- నమ్మక ద్రోహం కాంగ్రెస్ నైజం
- రైతులను దగా చేసిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు ముక్కు నేలకు రాయాలి
- కేటీఆర్ విమర్శలు.. నేడు రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): తెలంగాణ రైతులను కాంగ్రెస్ నయా మోసం చేసిందని, నమ్మక ద్రోహం ఆ పార్టీ నైజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రధాన హామీని నెరవేర్చకుండా రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలన్నారు. డిక్లరేషన్ల పేరుతో నమ్మించి నయవంచన చేసిన రాహుల్ గాంధీ 70 లక్షలమంది రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఓట్ల కోసం కాంగ్రెస్ తప్పుడు హామీలిచ్చిందని, ఆ పార్టీని తెలంగాణ రైతాంగం ఎన్నటికీ క్షమించదన్నారు. తాము అధికారంలోకి వస్తే



మిగతా 2లో..



## పెళ్లికాని జంటలకు నో ఎంట్రీ

- అవివాహితులకు గదులు ఇచ్చేది లేదు
- ఓయో కొత్త నిబంధనలు
- తొలుత మీరట్‌లో అమలు

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): న్యూఢిల్లీ ! మీరు దంపతులేనా.. మీరు ఓయో హెటల్ హెరిటేజ్ హెూమ్‌లో వసతి తీసుకోవాలనుకుంటున్నారా.. అలా అయితే మీరు దంపతులేనని రుజువు చేసుకోవాల్సిందే. ఓయో నిబంధనలను మార్చేసింది. కొత్త నిబంధనలు తక్షణం అమలులోకి వస్తాయి. అవివాహితులకు రూమ్ లు ఇచ్చేది లేదని ఓయో గ్రూప్ వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ లోని మీరట్ నుంచే కొత్త నిబంధనలను అమలు చేయడం ఆరంభించింది. ఆన్‌లైన్‌లో రూమ్స్ బుక్ చేసుకున్నా.. ఈ నిబంధనలు పాటించాల్సిందే. కొత్త మార్గదర్శిక సూత్రాలు ఓయో గ్రూప్ హెటల్స్ అన్నింటికీ వర్తిస్తాయి. కొన్ని పౌర సంస్థల నుంచి అందిన ఫిర్యాదుల కారణంగా తాజా నిర్ణయం తీసుకున్నట్లు ఓయో నార్త్ జోన్ రీజినల్ హెడ్ పవన్ శర్మ తెలిపారు. ఇది కొందరి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినట్లు భావిస్తున్నా.. సామాజిక బాధ్యతగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



## తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి

### తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య పోటీ లేదు



- మన భాషను మరిచిపోవద్దు
- ప్రపంచ తెలుగు సమాఖ్య 12 వ మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మూడు దశాబ్దాల క్రితం దివంగత ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలంగాణ సమాఖ్య ప్రారంభమైంది

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది.దేశంలోనే హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు. దేశ రాజకీయాల్లో ఎంతోమంది తెలుగువారు క్రియాశీలకంగా వ్యవహరించారు. నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు,ఎన్టీఆర్, కాకా, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు లాంటి వారు ఆనాడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర వహించారు. కానీ ప్రస్తుతం దేశ రాజకీయాల్లో తెలుగువారి ప్రాభవం తగ్గింది. రాజకీయం, సినీ,వాణిజ్య రంగాల్లో రాణించినా మన భాషను మరిచిపోవద్దు. పరభాషా జ్ఞానం సంపాదించాలి.. కానీ మన భాషను గౌరవించాలి.

తెలుగు భాషను గౌరవిస్తూ ఈ మధ్య కాలంలో మా ప్రభుత్వ జీవోలను తెలుగులో ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. నేను విదేశాలకు, దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లిన సందర్భంలో ఎంతోమంది తెలుగువారు నన్ను కలిశారు. వివిధ దేశాల్లో స్థిరపడిన తెలుగువారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి.

తెలంగాణ అభివృద్ధికి సహకరించండి. తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 అభివృద్ధి ప్రణాళికలతో మేం ముందుకు వెళుతున్నాం. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు ప్రణా ళికలు సిద్ధం చేస్తున్నాం.

తెలంగాణ, ఏపీ రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు వెళ్లాలి. తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య పోటీ లేదు. రెండు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగితేనే అభివృద్ధి.. మనకు మనం పోటీ కాదు.. ప్రపంచానికి పోటీ పడే స్థాయికి ఎదిగాం. తెలుగు రాష్ట్రాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయి.



## నేడే చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

- వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ
- పది ఫ్లాట్‌ఫాంలు, సకల హంగులతో నిర్మాణం
- రూ.430 కోట్లు వెచ్చించిన కేంద్ర ప్రభుత్వం

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): రూ.430 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కేంద్ర ప్రభుత్వం నిర్మించిన చర్లపల్లి రైల్వేస్టేషన్‌ను సోమవారం ఉదయం ప్రధాని మోడీ, రైల్వేశాఖ మంత్రి అశ్వీని వైష్ణవ్‌తో కలసి వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. 10ప్లాట్‌ఫాంలతో ఎయిర్‌పోర్ట్‌ను తలపించేలా అన్ని హంగులతో నిర్మాణం చేపట్టారు. ఆదివారం చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, చర్లపల్లి రైల్వేస్టేషన్ మేనేజర్ దిలీప్, అధికారులు, స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు.




## ఛత్తీస్‌గఢ్ బస్తర్‌లో ఎదురు కాల్పులు

### ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సల్స్, ఒక పోలీస్ మృతి

దాంతెవాడ (ఛత్తీస్‌గఢ్): ఛత్తీస్‌గఢ్ బస్తర్ ప్రాంతంలో భద్రత బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు నక్సలైట్లు మరణించినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు ఆదివారం వెల్లడించారు. ఆ కాల్పుల పోరులో జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) హెడ్ కానిస్టేబుల్ కూడా మరణించినట్లు ఆయన తెలియజేశారు. నారాయణ్‌పూర్, దాంతెవాడ జిల్లాల సరిహద్దులో దక్షిణ అబూఝ్‌మాడ్‌లోని ఒక అడవిలో డిఆర్‌జి, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ఎస్‌టిఎఫ్) సంయుక్త బృందం నక్సలైట్ వ్యతిరేక కార్యక్రమంలో పాల్గొంటున్న ప్పుడు శనివారం సాయంత్రం కాల్పుల పోరు చోటు చేసుకుందని పోలీస్ అధికారి వివరించారు.



శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత కాల్పుల పోరు ఆగినప్పుడు ఆ ప్రదేశంలో నుంచి నలుగురు నక్సలైట్ల మృతదేహాలను, ఎకె47 రైఫిల్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్-ఎల్ఆర్) సహా ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలియజేశారు. డిఆర్‌జి హెడ్ కానిస్టేబుల్ సన్ను కరమ్ కూడా ఆ కాల్పుల పోరులో మృతి చెందినట్లు, ఆ ప్రాంతంలో గాలింపు సాగుతున్నట్లు అధికారి తెలిపారు. నారాయణ్‌పూర్, దాంతెవాడ, కొండగాంవ్, బస్తర్ జిల్లాల నుంచి డిఆర్‌జి బృందాలతో నక్సలైట్ల వ్యతిరేక కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. నక్సలైట్ల బెడద నిర్మూలించేందుకు పోరు కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్య మంత్రి విష్ణు దేవ్ సాయి ప్రకటించారు. బస్తర్ ప్రాంతంలో దాంతెవాడ, నారాయణ్‌పూర్ సహా ఏడు జిల్లాలు ఉన్నాయి.

## సంక్షేమ పథకాలు బారాబర్ అమలు చేస్తాం..



- సంక్రాంతికి రైతు భరోసా
- సగర్వంగా తలెత్తుకొని గ్రామాల్లో ప్రచారం చేయండి
- వరంగల్ జిల్లా గీసుకొండ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వరంగల్,(వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన సంక్షేమ పథకాలు బారాబర్ అమలు చేస్తాం... ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం కట్టుబడి ఉంది పాలకుల కోసం కాదు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వదు, ఐదు ఎకరాల కే పరిమితం చేస్తుంది అని బీఆర్ఎస్ నేతలు ఏది పడితే

మిగతా 2లో..

## రేవంత్.. ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్.?

- ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ గురువు కేసీఆర్
- ఆయన బాటలోనే రేవంత్ ప్రభుత్వం నడుస్తోంది
- ఒక్కో రైతుకు ఏడాది బకాయితో కలిసి ఎకరాకు రూ.18 వేల బకాయి చెల్లిస్తారా?
- 70 లక్షల మంది రైతులకు 12 వేల 600 కోట్లు జనవరి 26న చెల్లిస్తరా? లేదా?
- రైతు భరోసా సొమ్ము చెల్లించేందుకు టీఎస్ఐఐసీ భూములను తాకట్టు పెట్టి రూ.10వేల కోట్లు తెచ్చారు?
- మరి వచ్చే దఫా రైతు భరోసా సొమ్ము కోసం మీ దగ్గర తాకట్టు పెట్టడానికి ఇంకేం మిగిలింది?
- ఫాంహౌజ్ లో పడుకునే కేసీఆర్... నీకు ప్రతిపక్ష నేత పదవి ఎందుకు?
- చేతనైతే ఆ పదవిని హరీష్ కో, గంగుల, తలసాని, జగదీష్ రెడ్డిలకో ఇచ్చే దమ్ముందా?
- హైదరాబాద్‌లో రెయిన్ బో ఆసుపత్రి ఆగడాలు శ్రుతి మించిపోయాయి
- చేతగాని కాంగ్రెస్ సర్కార్ వల్లే మితిమీరి పోతున్న ఆసుపత్రులు
- కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): ఇచ్చిన హామీలపై ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం... బీఆర్ఎస్‌ను మించి పోయిందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా 6 గ్యారంటీలను అమలు చేయకుండా కాళేశ్వరం కమిషన్, విద్యుత్ కమిషన్, ఫోన్ ట్యాపింగ్ కేసు, డ్రగ్స్ కేసు అంటూ ప్రతినెలా ఏదో అంశంపై ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని ధ్వజ



మెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు తలమీదకు వస్తుండటంతో... కొత్తగా రైతు భరోసా పేరుతో మరో కొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు. ఇప్పటికే రైతు భరోసా పేరుతో ఎకరాకు రూ.12 వేల చొప్పున మూడు దఫాలుగా రూ.18 వేల రూపాయలు బకాయిపడ్డారని చెప్పారు. ఈ లెక్కన 70 లక్షల మంది రైతులకు రూ.19 వేల 600 కోట్ల రూపాయలు బకాయి పడ్డారని తెలిపారు. ఈ డబ్బులన్నీ జనవరి 26 నాటికి చెల్లిస్తారా? లేదా? రేవంత్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

నిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.48 వేలు, మహిళలకు రూ.30 వేల చొప్పున దాదాపు రూ.50 వేల కోట్లు రేవంత్ ప్రభుత్వం బకాయి పడిందన్నారు. అట్లాగే వృద్దులకు రూ.4 వేలు, పేదలకు ఇండ్ల జాగా, రూ.5 లక్షలు, విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు పేరుతో లక్ష కోట్లకుపైగా బకాయి పడిందన్నారు. ఈ సొమ్మంతా జనవరి 26

మిగతా 2లో..

## ఏం జరిగినా పూర్తి బాధ్యత మీదే

- అల్లుఅర్జున్‌కు మళ్లీ నోటీసులు


హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): సినీ హీరో అల్లుఅర్జున్‌కు పోలీసులు మరోసారి నోటీసులు జారీచేశారు. ఆదివారం ఉదయం ఆయన ఇంటికి వెళ్లిన పోలీసులు ఆయన మేనేజర్‌కు నోటీసులు అందిం చారు. సంధ్య థియేటర్

మిగతా 2లో..



మరిన్ని తాజా వార్తల కోసం

స్కాన్ చేయండి



## ఇది ఆర్ధిక సాయం కాదు.. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం

- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మెయిన్స్‌లోఎంపికైన 20 మంది అభ్యర్థులకు ఒక్కొకరికి రూ.లక్ష రూపాయల చెక్కును అందించిన సీఎం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసమే తెలంగాణ సాధించుకున్నాం. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.



సివిల్స్‌లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలని మా ఉద్దేశం. బీహార్ నుంచి అత్యధికంగా సివిల్స్‌లో రాణిస్తున్నారు.

అలాంటి ప్రత్యేక శ్రద్ధ మన రాష్ట్రంలో కూడా ఉండాలని, వారికి ఆర్థికంగా సహకారం అందించాలని రాజీవ్ సివిల్స్ అభయహస్తం ద్వారా రూ.లక్ష సాయం అందిస్తున్నాం. ఇది ఆర్థిక సాయం కాదు.. ప్రభుత్వం వారికి అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలి. కష్టంతో కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుంది. ఇంటర్వ్యూకి వెళ్లే ప్రతీ ఒక్కరూ సివిల్స్‌లో సెలెక్ట్ అవ్వాలని ఆకాంక్షిస్తున్నా.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ఈ నెల 7 నుండి శ్రీ ఆది మహావిష్ణు బ్రహ్మోత్సవాలు

**ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ**

**చౌటుప్పల్, జనవరి 05 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో గల శ్రీ ఆదిమహావిష్ణు దేవాలయం 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని దేవాలయం చైర్మన్ వరకాంతం జంగారెడ్డి తెలిపారు. ఉత్సవాల కరపత్రాలను బొక్క భీమ్ రెడ్డి తో కలిసి శ్రీ ఆది మహా విష్ణు దేవాలయంలో ఆవరణంలో దేవాలయ చైర్మన్ జంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 10న ఉత్తర ద్వారం దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పన్నాల రాజు రెడ్డి, బొమ్మ మైసయ్య, అత్తపురం వెంకట్ రెడ్డి, రాసాల జంగయ్య, కొయిగూర బాబు, సిలువేరు లింగస్వామి, బిట్టు రాము, గోలి యాదగిరి, పిన్నింటి నవీన్ రెడ్డి, వడ్డే పల్లి పరమేష్, సుర్వంటి రవీందర్ రెడ్డి, అర్చకులు భోగ హరి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు బారాబర్ అమలు చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

అది ప్రచారం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి మీడియా సంస్థల్లో, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారు. 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ నేతలు ఒక్క హామీ పూర్తి చేయలేదు. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 50,000 ఉద్యోగాలు భర్తీ చేశాం. గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాము. రాష్ట్రంలో మహిళలు ఏ మూల నుంచి ఏ మూలకైనా ప్రయాణం చేసేందుకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించాము. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల కు పెంచాం. 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు వినియోగించే పేదలకు ఉచితంగా విద్యుత్, పంటల బీమా, రైతు బీమా అమలు చేస్తున్న ము. సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తూ.. చివరి గింజ వరకు కొనుగోలు చేశాం. పాత పథకాలకు కోత విధించకుండా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు పోతుంది.

మేం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, రేషన్ కార్డులు, రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించాం .. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చుకుంటూ పోతున్నాం.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సగర్వంగా తలెత్తుకొని గ్రామాల్లో ప్రచారం చేయండి.. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సంక్రాంతి సంబరాలతో పాటు విస్తృతంగా ప్రచారం చేయండి ప్రజల్లోకి తీసుకువెళ్లండి. బిఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఇబ్బందులు సృష్టించిన ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుంది. సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వబోతున్నాము. ఏడాదికి 12,000 రైతు ఖాతాలో జమ చేస్తాము. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 నుంచి రైతు భరోసా నిధులు రైతులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తాం

భూమిలేని నిరుపేద కూలీలకు కూడా మా బిడ్డలే. వారి బ్యాంకు ఖాతాల్లో ఏడాదికి 12,000 జమ చేస్తాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటాం. ఈ ఏడాది 5వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ప్రతి పని ప్రజల కోసం చేస్తుంది. పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు చేసుకోండి... కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేయండి.

## ఏం జరిగినా పూర్తి బాధ్యత మీదే

(మొదటి పేజీ తరువాయి)

తొక్కిసలాటలో గాయపడి, చికిత్స పొందు తున్న శ్రీ తేజను పరామర్శించడానికి కిమ్స్ ఆసుపత్రికి వెళ్తున్నారన్న సమాచారంతో అల్లు అర్జున్‌కు ఈ నోటీసులు ఇచ్చారు. కిమ్స్ ఆసుపత్రికి అల్లు అర్జున్‌ను వెళ్లొద్దు అంటూ నోటీసుల్లో స్పష్టంచేశారు. అల్లుఅర్జున్ ఇంకా నిద్ర నుంచి లేవలేక పోవడంతో ఆయన మేనేజర్ మూర్తికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా సంధ్య థియేటర్లో జరిగిన తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు ఇప్పటికే బెయిల్ ముంజూరు చేసింది. బెయిల్ షరతుల్లో భాగంగా ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్?కు వచ్చి సంతకం చేసి వెళ్లాలని అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

కోర్టు ఆదేశాలతో ఆదివారం పోలీస్ స్టేషన్‌కి చేరుకొని ఇన్ స్పెక్టర్ రాజు నాయక్ సమీక్షంలో అల్లుఅర్జున్ సంతకం చేశారు. శ్రీ తేజను అల్లు అర్జున్ పరామర్శించడానికి వెళ్లాలనుకున్న నేపథ్యంలో రాంగోపాల్‌పేట పోలీసులు ఈ హెచ్చరికలు జారీ చేశారు.

## మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా?

(మొదటి పేజీ తరువాయి)

రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. సోనియాగాంధీ చెబితేనే తాను మాటిస్తున్నానని రేవంత్ రెడ్డి ఆనాడు అన్నారని, రైతు భరోసా గురించి ఇప్పుడు ఆయన చెబుతున్న మాటలు ఎవరూ నమ్మడం లేదన్నారు.

రైతులకు సంబంధించిన పలు హామీలను వరంగల్ డిక్లరేషన్ పేరుతో రాహుల్ గాంధీతో చెప్పించారని, అధికారంలోకి వచ్చాక ఆ పథకాల అమలుకే గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. గతంలో తమ ప్రభుత్వం రైతుబంధు కింద ఇచ్చిన పదివేలనే బిచ్చమన్న రేవంత్.. ఇప్పుడు చేస్తున్నదేమిటని నిలదీశారు. పెట్టుబడి సాయాన్ని రూ.2 వేలు పెంచడమంటే.. ఆయన దృష్టిలో ముష్టి వేస్తున్నట్లా? ఇచ్చిన మాట తప్పడమేఇందిరమ్మ రాజ్యమా? రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. వెంటనే తాను వస్తాన్న రాహుల్ గాం?ధీ.. ఇప్పుడు ప్రజలు కష్టాల్లో ఉంటే ఆయన ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల పరిస్థితులు బాగుండేవని సీఎం పదవిలో కూర్చొని రేవంత్‌రెడ్డి తెలంగాణను కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశంలోనే ధనిక రాష్ట్రం తెలంగాణ అని ప్రతిపక్షంలో ఉన్నపుడు పేర్కొన్న రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అప్పులపాలైందని ప్రచారం చేస్తున్నారన్నారు. బాగోలేనిది రాష్ట్ర ఆర్థికపరిస్థితి కాదని.. ఆయన మానసిక పరిస్థితి అని అన్నారు.

**అప్పు తెచ్చిన డబ్బును ఏం చేశారు?**

ఇబ్బందికర పరిస్థితులను సరిదిద్దాల్సిన స్థానంలో కూర్చొని రాష్ట్రం గురించి సీఎం రేవంత్ రెడ్డి తక్కువగా మాట్లాడటం సరికాదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ ప్రాజెక్టు కారణంగా రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆరోపించారు. కేసీఆర్ అప్పు చేస్తే.. ఆ డబ్బులను ప్రజలకు పంచారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో రూ.1.38 లక్షల కోట్ల అప్పు చేసి ఏం చేసిందని ప్రశ్నించారు. ఢిల్లీకి మూటలు పంపించారా? అని నిలదీశారు. రైతులందరికీ రైతు భరోసా పథకం వర్తింపచేసేవరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం చేస్తామన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు మద్దతుగా నిరసనలు చేపట్టనున్నట్లు కేటీఆర్ వెల్లడించారు.కాగా రాష్ట్రవ్యాప్తంగా 19,600 సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు 26 రోజులుగా సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం తగదని ఎమ్మెల్సీ కవిత ఎక్స్ వేదికగా అన్నారు.





### సూర్య గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు గెలుపొందిన మహిళలకు

# ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బహుమతులు అందజేత

**జగిత్యాల, జనవరి 05 (వార్త వేదిక సూర్య):** జగిత్యాల సూర్య గ్లోబల్ స్కూల్‌లో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ సంయు క్తంగా ఆదివారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొని ముగ్గులనుపరిశీలించి,ముగ్గులతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ఆదివారం ప్రదానం చేశారు. విప్ అడ్లురి అని లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ,అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత, మున్సిపల్‌చైర్మన్ జ్యోతి లక్ష్మణ్, ఈ కార్యక్ర మంలో ఆంధ్రజ్యోతి స్టాఫర్ వేణుగోపాల్,శ్రీధర్ రావు,హరిచరన్ రావు, ఆంధ్రజ్యోతి ,ఏబీఎన్, రిపోర్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్.. ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్.?

(మొదటి పేజీ తరువాయి)

నాటికి చెల్లిస్తారా? లేదా? రేవంత్ సర్కార్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేం దర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, గంగిడి మనో హర్ రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధులు ఎన్వీ సుభాష్, రాణి రుద్రమాదేవి, జెనవాడ సంగప్ప, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు.

ఈ సందర్భంగా ఏమన్నారంటే.. రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితే... ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతది. అమెరికాలాంటి దేశంలో కూడా మొదట ఈ మూడు రంగాలు బాగుపడిన తరువాతే.. ఆ దేశం అగ్రదేశమైంది. అందుకే నరేంద్ర మోదీ సారధ్యంలో ఆయా రంగాలపై ప్రత్యేక ధ్రుష్టి పెట్టింది. ముఖ్యంగా చరిత్రలో ఎన్నడూ లేనంతగా మన తెలంగాణకు మోదీ ప్రభుత్వం అత్యధిక నిధులిస్తోంది.

గత పదేళ్లలో మోదీ సారథ్యంలో గడ్కరీ ఆశీస్సులతో రోడ్ల విస్తరణ కోసం లక్ష కోట్లు కేటాయించింది. ఇయాళ తెలంగాణలో ఏ మూలకు పోవాలన్నా రెండు గంటల్లో రయ్ రయ్ మంటూ వెళ్లే అవకాశం ఏర్పడిందంటే అది మోదీ గారి ఘనతే కదా/ అంతెందుకు కేంద్రమే రూ.18 వేల కోట్లతో ట్రిపుల్ ఆర్ ను నిర్మిస్తున్నం... గ్రామీణ సడక్ యోజన, సీఆర్ఐఎఫ్ నిధుల ద్వారా మారుమూల గ్రామాల్లో కూడా రోడ్లను విస్తరిస్తున్నాం...

ఇగ రైల్వేల అభివృద్ధి విషయంలో గతంలో ఎన్నడూ లేనంతగా తెలంగాణకు నిధులు కేటాయిస్తూ పరుగులు పెట్టిస్తున్నం. గత పదేళ్లలో 32 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినం. ఈ ఒక్క ఏడాదిలోనే రైల్వే బడ్జెట్ లోనే రూ.5 వేల 336 వేల కోట్లు తెలంగాణకు కేటాయించినం. చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో ఎన్నడూ కేటాయించలేదు. దటీజ్ మోదీ. ఒక్కసారి సికింద్రాబాద్ చూసి రండి. 720 కోట్లతో సికింద్రా బాద్ స్టేషన్‌ను ఎట్లా వరల్డ్ క్లాస్‌గా తీర్చిదిద్దుతున్నడు.

350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ రూపు రేఖలు మారుస్తున్నం. అంతెందుకు రేపు చర్లపల్లి కొత్త టెర్మినల్ ను మోదీ గారు వర్చువల్ గా ప్రారంభించబోతున్నరు. స్వాతంత్ర్యం వచ్చాక తెలంగాణలో మొట్టమొదటి నూతన టెర్మినల్ చర్లపల్లి మాత్రమే. రేపటి నుండి రెగ్యులర్‌గా 24 ట్రైయిన్స్ చర్లపల్లి నుండి రాకపోకలు సాగించబోతున్నయ్. అట్లాగే గూడ్స్ రైళ్లన్నీ అక్కడి నుండే నడవబోతున్నయ్. దీనిద్వారా వ్యాపార, వాణిజ్య రంగానికి ఊతం కాబోతోంది. ఇప్పటికే అమ్రుత్ కింద 44 రైల్వే స్టేషన్ లను ఆధునీకరించబోతున్నం. 5 వందేభారత్ ట్రెయిన్లు నడుస్తున్నయ్... ప్రజలకు ఇవి ఎంతగానో ఉపయోగ పడుతున్నయ్.

మోదీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి తెలంగాణను అభివ్రుద్ధి చేస్తుంటే... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను దగా చేస్తోంది. 70 ఏళ్లుగా భారతదేశాన్ని అబద్దపు మాటలతో, మోసపు హామీలతోనే మోసం చేసింది. ఇప్పుడు కూడా అంతే... 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నరు... కానీ ప్రతినెలా ఏదో ఒక ఎమోషనల్ పొలిటిక్స్ ను తెరపైకి తెచ్చి హామీలను ఏడాదిపాటు ఎగ్గొట్టింది. అధికారంలోకి రాంగనే కాళేశ్వరంపై కమిషన్ అన్నరు.

ఒక నెల రోజులపాటు ఫోన్ ట్యాపింగ్ కేసు నడిపించిర్రు. ఇంకో నెల ఫాంహౌజ్ అంటరు... ఇంకో నెల డ్రగ్స్ కేసు అన్నరు... ఇంకోసారి విద్యుత్ కమిషన్ అన్నరు.. ఇప్పుడేమో ఫార్ములా ఈ కార్‌రేస్ అంటూ వార్తలు రాయించుకుంటున్నరు..

ఈ విధంగా 6 గ్యారంటీలవైపు ప్రజల ధ్రుష్టి మళ్లకుండా చాలా చాకచక్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేసింది. ఎందుకంటే ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ కు గురువు కేసీఆరే. ఆయన బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తోంది..

ఇప్పుడు లోకల్ బాడీ ఎలక్షన్స్ తలమీదకు వచ్చినయ్. ఎందుకంటే మార్చిలోపు లోకల్ బాడీ ఎలక్షన్స్ జరగకపోతే 15వ ఆర్థిక సంఘం నుండి రావాల్సిన 2 వేల కోట్ల పైచిలుకు నిధులు ఆగిపోతయ్. అందుకే ఇప్పుడు రైతు భరోసా, రేషన్ కార్డులంటూ కొత్త డ్రామాను తెరపైకి తెచ్చింది. తెలంగాణ ప్రజాలారా... కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోకండి. కేసీఆర్ కూడా గతంలో ఇట్లనే డబుల్ బెడ్రూం ఇండ్లు, రేషన్ కార్డులు, ఉద్యోగాలిస్తాననని నిండా ముంచిండు. కాంగ్రెస్ కూడా ఇప్పుడు లోకల్ బాడీ ఎలక్షన్లు వస్తున్నయని మోసం చేయడానికి సిద్ధమైంది.

70 లక్షల మంది రైతులకు ఏటా ఎకరాకు 10 వేల చొప్పున మొన్నటి వరకు రైతు బంధు పడింది. కాంగ్రెసోళ్లు 15 వేల చొప్పున ఇస్తామని హామీ ఇస్తే రైతులంతా ఓట్లేసి గెలిపించిర్రు. అధికారంలోకి వచ్చాక ఏడాది పైసలను ఎగ్గొట్టిర్రు. ఇప్పుడేమో ఎకరాకు 12 వేలు మాత్రమే ఇస్తానంటూ కోతలు పెడుతున్నరు. నమ్మి ఓటేస్తే మోసం చేయడం ఎంత వరకు కరెక్ట్? ఈ లెక్కన చూసినా గడిచిన ఏడాది బకాయి. రాబోయే రబీ సీజన్ పైసలు కలిపితే ఎకరాకు 18 వేల చొప్పున రైతుకు బకాయి ఉన్నరు.

రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలందరికీ ఇస్తమన్నరు. ఈ లెక్కన రైతులందరికీ 12 వేల 600 కోట్లు ఇయ్యాలే. జనవరి 26న ఆ మొత్తాన్ని రైతులకు చెల్లిస్తరా? లేదా? స్పష్టం చేయాలే. ఇప్పటికే 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ అందలే. అన్ని రకాల వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ స్తామని సన్నబియ్యానికే పరిమితం చేశారు. అది కూడా 5 శాతం మంది రైతులకే బోనస్ ఇచ్చి చేతులు దులుపుకున్నరు.

నిరుద్యోగులకు నెలకు 4 వేల నిరుద్యోగ భ్రుతి ఇస్తామన్నరు. ఏడాదైంది. 48 వేలు బకాయి పడ్డరు. ఈ లెక్కన 40 లక్షల మంది నిరుద్యోగులకు 19 వేల 200 కోట్లు ఇయ్యాలే... మరి ఆ సొమ్ము ఎప్పుడిస్తరు? జనవరి 26న నిరుద్యోగులకు ఆ పైసలిస్తరా? లేదా? స్పష్టం చేయాలే...

మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున 1 కోటి మంది మహిళలకు ఏడాదిగా 30 వేల రూపాయలు బకాయి పడ్డరు. ఈ లెక్కన కోటి మందికి కలిపితే 30 వేల కోట్లు బకాయి పడ్డరు.

ఇంకా తులం బంగారం, స్కూటీ పైసలు లెక్కకట్టనేలేదు.. ఇగ విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు, ఇల్లు లేని పేదలకు ఇంటిజాగా, రూ.5 లక్షలు, వ్రుద్దులు, వితంతవులకు 4 వేల పెన్షన్ పైసలు లెక్క కడితే... ఇంకో లక్ష కోట్ల రూపాయల బకాయి పడ్డరు.. ఇవన్నీ జనవరి 26న చెల్లిస్తరా? లేదా? రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పష్టం చేయాలే.... ఎందుకంటే మీ మాటలు నమ్మి ప్రజలు ఓట్లేసి గెలిపించారు కాబట్టి... ఆ డబ్బులు చెల్లించాల్సిన బాధ్యత మీదే...నేనడుగుతున్నా... అసలు ప్రభుత్వం దగ్గర పైసలెక్కడియి? నయాపైసా లేదు. ఈ నెల జీతాలు కూడా సక్కగ ఇయ్యలే. ఫస్ట్ తారీఖు ఇస్తానని ఇంకా వాయిదాల పద్దతిలో జీతాలిస్తున్నరు. రేపు లోకల్ బాడీ ఎలక్షన్ల కోసమని అప్పులు తెస్తున్నరు. ఇప్పటికే ఈ ప్రభుత్వం మీరు 70 వేల కోట్లదాకా అప్పు తెచ్చింది. గత మూడు నెలలుగా ప్రతి నెలా 10 వేల కోట్ల అప్పు తెస్తోంది. అంటే బడ్జెట్ లో ఈ ఏడాది 57 వేల కోట్లు మాత్రమే అప్పు తెస్తామన్నరు.

కానీ ఇప్పటికే ఆ లిమిట్ దాటేసిర్రు. ఇంకా 30 వేల కోట్లు కావాలని ఆర్బీఐకి ప్రతిపాదనలు పంపిర్రు. అంటే ప్రతినెలా 10 వేల కోట్ల చొప్పున 60 నెలల పాటు 6 లక్షల కోట్లకుపైగా అప్పు తీసుకురావాలని సిద్ధమైంది. ఈ లెక్కన కేసీఆర్ కు, మీకు తేడా ఏముంది? మరి మీరు ప్రజలను ఉద్దరించేదేముంది? మీరిద్దరూ కలిసి తెలంగాణను శ్రీలంక లెక్క మారుస్తున్నరా?

ఈసారి రైతు భరోసా పైసలు ఇయ్యడం కోసం TSIIC భూముల తనఖా పెట్టి రూ.10 వేల కోట్లు తెచ్చిర్రు... ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టడానికి నువ్వెవడివి? పోనీ ఈసారి ఆ భూములను తాకట్టు పెట్టి జనానికి పంచుతున్నవ్. మరి వచ్చేసారి ఎక్కడి నుండి పైసలు తెస్తవ్? ప్రజలారా... అర్థం చేసుకోండి. లోకల్ బాడీ ఎలక్షన్ల కోసమే రైతు భరోసా సొమ్ము చెల్లించబోతున్నరు. ఆ ఎన్నికలైపోయిన వెంటనే రైతు భరోసా బంద్ పెట్టబోతున్నరు. ఎందుకంటే పైసలే లేవు. కొత్తగా అప్పు పుట్టే పరిస్థితి కూడా లేదు.

పోనీ భూములు తాకట్టు పెట్టి తెచ్చిన పైసలు రేపు కట్టకపోతే ఆ భూములను బ్యాంకులు స్వాధీనం చేసుకుంటయ్. మరి నువ్వు రైతులకు ఒరగబెట్టిందేమిటి? ఆలైడీ చిప్ప చేత పట్టుకుని ఉన్నవ్. అయితే కేంద్రమైనా సాయం చేయాలే... లేకుంటే.. భూములను తాకట్టు పెట్టాలే... ఇంతకుమించి నువ్వు చేసిందేమిటి? మూసీ సుందరీకరణ కు అప్పు కోసం ఆర్బీఐ, ప్రపంచ బ్యాంకును సంప్రదించినవ్. కేంద్రం సిఫారసు చేస్తేనే ఆ అప్పులు పుడతయ్.

నీ ఏడాది పాలనలో తెలంగాణలో ఉత్పాదకత పెంచ డానికి, ఉద్యోగాల కోసం, యువత కోసం ఏమైనా చేసినవా? మీకు, మీ కుటుంబానికి అవసరమైన రియల్ ఎస్టేట్ మాఫీయా దందా చేయడం తప్ప నువ్వు ప్రజలకు ఒరగబెట్టిందేమిటి? 15 రోజులకో మాయ చేయడం... మర్చిపోవడం తప్ప సాధించేదేముంది? మీకు తెలిసిందల్లా ఢిల్లీకి కప్పం కట్టడం తప్ప చేస్తుందేమిటి? తెలం గాణలో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు అమలు చేస్తామన్నరు. ఏమైంది? అమలు చేస్తారా? లేదా? స్పష్టం చేయాలి.

కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ పెద్దలకు కప్పం కట్టడానికి తప్ప ఈ ప్రభుత్వం సాధించేదేమిటి? ప్రతి పనికి, బిల్లుకు 14 శాతం కమీషన్లు దొబ్బుకోవడమే పనిగా పెట్టుకున్నరు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వడం లేదు.

ఆరోగ్య శ్రీ బకాయిలు కట్టడం లేదు. ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీకి అంతు లేకుండా పోయింది. ఈ మధ్య హైదరాబాద్ లో రెయిన్ బో ఆసుపత్రిలో రోగులు చేరితే లక్షల రూపాయలు బిల్లుల పేరుతో దోచుకుంటున్నరు. ఇదేం దోపిడీ. చిన్న చిన్న రోగాలకు కూడా లక్షల బిల్లులు వేసి ప్రజల రక్తం పీలుస్తున్నరు. అయినా ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది?


కేసీఆర్ ఇచ్చిన మాట జవదాటరేమో... ఓడిస్తే ఫాంహౌజ్‌కే పరిమితం అవుతానన్నడు.. సిగ్గుండాలే. ఫాంహౌజ్‌కే పరిమితమైతే మరి ప్రధాన ప్రతిపక్ష నేత పదవి ఎందుకు తీసుకోవాలే. ఆ పదవికి రాజీనామా చేసి ఇంట్లో పండొచ్చు కదా. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు నువ్వు స్పందించకపోతే, పోరాడకపోతే నువ్వేం ప్రతిపక్షనేతవు? మన్మోహన్ సింగ్ కేబినెట్ లో మంత్రిగా పనిచేసినవ్ కదా... ఆయన చనిపోతే కూడా వెళ్లవైతివి.

అసెంబ్లీలో సంతాప తీర్మానం పెడుతున్నం..రమ్మని పిలిచినా వెళ్లవైపోతివి. అసలు చేతగాని నీకు ప్రతిపక్ష పదవి ఎందుకు? ఆ పదవిని హరీష్ రావుకు ఇవ్వు. బీసీలకు ఇయ్యాలంటే గంగులకో, తలసాని శ్రీనివాస్ యాదవ్ కో ఇవ్వు. లేదా రెడ్డికి ఇవ్వాలనుకుంటే జగదీష్ రెడ్డికి ఇవ్వు... కేసీఆర్... నీ పార్టీ పనైపోయింది. నీ రాచరిక పాలన అంతమైంది?

గ్రామ పంచాయతీలకు కేంద్రం నిధులివ్వడం లేదని కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.... ఈ అంశంపై బహిరంగ చర్చకు సిద్దమా? ఇదే అంశంపై ఎన్నికలకు పోదామా? గ్రామాల వారీగా ఏ పథకానికి కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులిచ్చిందో ప్రజల్లోకి వెళదామా?

# బిజెపి ఢిల్లీలో అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఆగవు

- **అవినీతిని పార్టీ నిర్మూలిస్తుంది**
- **కేంద్రంపై పోరుతో ఢిల్లీ ఆప్ ప్రభుత్వం ఒక దశాబ్దాన్ని వ్యర్థం చేసింది**
- **భావి నగరంగా దేశ రాజధానిని మార్చే అవకాశం బిజెపికి ఇవ్వండి**
- **ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు**



**న్యూఢిల్లీ,జనవరి 05 (వార్త వేదిక సూర్య):** ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం కేంద్రంపై పోరుతో ఒక దశాబ్దాన్ని వ్యర్థం చేసిందని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం ఆరోపించారు. దేశ రాజధానిని భవిష్యత్ నగరంగా మార్చే అవకాశాన్ని బిజెపికి ఇవ్వాలని ప్రజలకు ప్రధాని మోడీ విజ్ఞప్తి చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చినట్లయితే సార్వత్రిక సంక్షేమ పథకం దేనినీ ఆపివేయదని కూడా ప్రధాని హామీ ఇచ్చారు. అయితే, ఆ పథకాల అమలులో అవినీతిని పార్టీ ప్రభుత్వం నిర్మూలిస్తుందని మోడీ స్పష్టం చేశారు. రోహిణి ప్రాంతంలో ఒక ర్యాలీలో ప్రసంగించిన మోడీ ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీకి వాటిల్లిన 'ఆపద'గా అభివర్ణించారు.

బిజెపి మార్పును తీసుకువస్తుందని ఆయన ప్రకటించారు. 'ఢిల్లీలో ఈ ఆపద నుంచి విముక్తి కలిగినప్పుడే డబుల్ ఇంజన్ అభివృద్ధి చోటు చేసుకుంటుంది' అని మోడీ అన్నారు. కేంద్రం ఢిల్లీలో రహదారులను అభివృద్ధి చేస్తోందని, మెట్రో నెట్‌వర్క్‌ను విస్తరిస్తోందని, నమో భారత్ ప్రాంతీయ సత్వర రవాణా వ్యవస్థను ప్రారంభిస్తున్నదని, భారీ ఆసుపత్రులను నడుపుతోందని ప్రధాని తెలియజేశారు. 'అయితే. ఏదైనా మెట్రో స్టేషన్‌లో నుంచి మీరు బయటకు అడుగు పెట్టిన మరుక్షణం గుంతల రోడ్లను, పొంగి ప్రవహిస్తున్న మురుగు నీటిని చూస్తారు. కొన్ని ప్రాంతాలు ఎటువంటివి అంటే తుదకు క్యాబ్, ఆటో డ్రైవర్లు కూడా సుదీర్ఘ ట్రాఫిక్ జామ్‌ల కారణంగా తమ వాహనాలు నడపడానికి నిరాకరిస్తుంటారు' అని ఆయన చెప్పారు. 'గడచిన పది సంవత్సరాల్లో ఢిల్లీ ఒక ఆపదకు తక్కువ కాని రాష్ట్ర ప్రభుత్వాన్ని చూసింది.

ఢిల్లీ వాసులు దీనిని గ్రహించారు. 'ఆపదను సహించబోం, మార్పు తీసుకువస్తాం' అనే నినాదం మాత్రమే ఢిల్లీలో ప్రతిధ్వనిస్తోంది' అని మోడీ చెప్పారు. ఢిల్లీ ప్రజలు కొవిడ్ 19తో సతమతం అవుతున్నప్పుడు, ఆక్సిజన్, మందుల కోసం తంటాలు పడుతున్నప్పుడు 'ఆపద జనం' దృష్టి అంతా తమ 'అద్దాల మేడ' నిర్మాణంపైనే ఉందని ప్రధాని విమర్శించారు. 'వారు అద్దాల మేడ కోసం భారీ బడ్జెట్ పెట్టారు. ఇది వారి నిజం%డ% వారికి ఢిల్లీ ప్రజల గురించి పట్టదు. అందుకే మొత్తం ఢిల్లీ ఇప్పుడు 'మేము ఆపదను సహించబోం, మార్పు తీసుకువస్తాం' అని చెబుతోంది' అని మోడీ పేర్కొన్నారు. తాము అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వం కొనసాగించబోదని ఆప్ జనంలో భయాన్ని సృష్టిస్తున్నదని కూడా మోడీ ఆరోపించారు.

ఆప్ ప్రభుత్వం నిలిపివేసిన కేంద్ర పథకాలను రెట్టించిన శక్తితో బిజెపి కొత్త ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. 'మనం 21వ శతాబ్దంలో ఉన్నాం, 25 సంవత్సరాలు గడిచాయి. రెండు మూడు తరాల వారు తమ యౌవనంలోకి ప్రవేశించారు. తదుపరి 25 సంవత్సరాలు ఢిల్లీకి ఎంతో ముఖ్యమైనవి. తదుపరి 25 సంవత్సరాలు భారత్ వారి కళ్ల ముందే అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవించడం చూస్తారు. ఈ ప్రస్థానంలో మన అందరికీ పాత్ర ఉంటుంది' అని మోడీ అన్నారు. దేశ రాజధాని ఈ మహత్తర ప్రస్థానంలో భాగం కావాలని ఆయన అన్నారు. 'ఢిల్లీలో ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఆశీర్వదించారు, ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఆశీర్వదించనున్నారు. ఢిల్లీ హృదయాన్ని గెలవడానికి, ఆపద నుంచి విముక్తం చేయడానికి ఇదిసువర్ణావకాశం' అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

# సురంగల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సీఐ పవన్ కుమార్ రెడ్డి



**మొయినాబాద్,05(వార్త వేదిక సూర్య):** యువత క్రీడా రంగంలో ఉజ్వల భవిషత్తును నిర్మించుకోవాలని మొయినాబాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి పవన్ కుమార్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో సీజన్-3లో భాగంగా గ్రామానికి చెందిన యువ నాయకుడు గుమ్మళ్ల సీతారాంరెడ్డి నిర్వహించిన సురంగల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటుకు ఆదివారం సీఐ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. టోర్నమెంటులో 5 క్రికెట్ జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సిఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత ఆధునిక సమాజంలో చాలా అప్రమత్తంగా ఉన్న వారికి మంచి జీవితం ఉంటుందని చెప్పారు. సామాజిక మాధ్యమాలు. చెడు అలవాట్లు యువత జీవితాన్ని చిత్తు చేస్తున్నాయని.. వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచి జీవితాన్ని నిర్మించుకోవచ్చని అన్నారు. హైదరాబాద్ కు అతి చేరువలో ఉండటంతో అనేక మంచి అవకాశాలు అందుబాటులో ఉన్నయని వాటిని సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిషత్తును నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరిలో ఒక గోల్ ఉండాలని సూచించారు. మంచి జవితాన్ని పొందాలంటే విద్య ప్రధాన ఆయుదమని... విద్యను అభ్యసించిన తరువాత క్రీడా రంగంతో పాటు వివిధ రంగాల్లో రాణించాలని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన సూచించారు.

గ్రామీణ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీర ద్రాడున్యానికి దోహదపడుతాయని.. ఇరు ప్రాంతాల మధ్య మంచి సంబంధాలను మెరుగు పర్చుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. క్రికెట్ టోర్నమెంటులో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు ఉత్తమ ప్రతిభను కనబర్చి గ్రామంలో ఉన్న యువతకు ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు.

యువతను మంచి మార్గంలో నడిపించడానికి క్రికెట్ టోర్నమెంటును ఏర్పాటు చేసిన గుమ్మళ్ల సీతారాంరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు.

కార్యక్రమంలో క్రికెటు టీం క్యాప్టెన్లు బొర్ర జగన్, బి వినోద్కుమార్, ఎన్ మహేష్రెడ్డి, బొర్ర సందీప్ కుమార్, కర్రోల్ల శ్రీనివాస్, ఈగ రవీందర్రెడ్డి, పోతుల ప్రభుయాదవ్, యాలాల గౌతంరెడ్డి, పోతుల రాజుయాదవ్, కర్రోళ్ల శ్రీధర్, సీహెచ్ మధుసుదన్ గౌడ్, ఎర్రోళ్ల అనిల్కుమార్, ఈగ సాయికిరన్రెడ్డి, ఎండీ ఆదిల్, నిర్దుల జ్ఞానేశ్వర్రెడ్డి, వై సందీప్ది, ఈగ మహేష్ రెడ్డి, ప్రశాంత్రెడ్డి, శ్రీపతిరెడ్డి, విజయ్ గౌడ్, అంజియాదవ్, కె. కన్న, పవన్రెడ్డి, పి విజయ్, అరవింద్ రెడ్డి, పాషం బాల్జ్, జ్ఞానేశ్వర్రా యాదవ్, ఎల్గని మల్లేష్, సురేష్, బి శ్రీకాంత్, సోయల్, పాషం సతీష్, ఎల్గని జనారణ, గోపి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.





## బీబీనగర్‌లోని బాలికల గురుకుల పాఠశాలలను
# సందర్శించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**బీబీనగర్, జనవరి 5(వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఎస్సీ ,బీసీ గురుకుల బాలికల పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డిలు సందర్శించి విద్యార్థినులతో భోజనం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ బిడ్డల భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు.రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే మన బిడ్డలు బాగుండాలి. వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఆదివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాదు నుంచి వరంగల్ వెళుతూ మార్గమధ్యంలో బీబీనగర్ లోని ఎస్సీ, బిసి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా పర్యటించారు. విద్యార్థులకు అందుతున్న మెనూ, కాస్మోటిక్ ఛార్జీల వివరాలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనం చేశారు. డైట్ చార్జీలు పెంచక ముందు, పెంచిన తర్వాత మెనూ లో వచ్చిన మార్పులు. నాణ్యత పాటిస్తున్నారా లేదా, శుభ్రత ఎలా ఉంది అన్ని విశేషాలు అడిగి తెలుసుకున్నారు.

ఆ తర్వాత స్టోర్ రూమ్ను, తరగతి గదులను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థినీలకు అందుతున్న వైద్య సహాయం వారి ఆరోగ్య వివరాలకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు. బోధన, బోధ నేతర సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి మీడియాతో మాట్లాడుతూ సంక్షేమ వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రజా ప్రభుత్వం తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందితేనే వారు శారీరకంగా మానసికంగా బలంగా ఎదుగుతారని,ఎదిగే సమ యంలో కావలసిన పోషకాలు అందిస్తేనే మెదడు చురుకుగా పని చేసి టీచర్లు బోధించే పాటాలను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుంటారని వివరించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచినట్టు తెలిపారు. పెంచిన చార్జీల మేరకు హాస్టల్లో మెనూ అందిస్తున్నారా లేదా అనే విషయాలను నెలలో ఒకసారి హాస్టల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించింది.

అందులో భాగంగా తాను ఆదివారం బీబీనగర్ హాస్టల్ ను సందర్శించినట్లు తెలిపారు. క్యాబినెట్ సహచరులు మొదలు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తరచూ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి అందుతున్న సౌకర్యాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.







## చిలుకూరు ఇంద్రేశం సన్నిధిలో ఘనంగా
# అయ్యప్ప మండల మహా పడిపూజ

- **భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ఇరుముడి పూజ మహోత్సవం**
- **శబరిమలై యాత్రకు బయలుదేరిన స్వాములకు వీడ్కోలు పలికిన గ్రామస్తులు తల్లిదండ్రులు**

**మొయినాబాద్ జనవరి 05 (వార్త వేదిక సూర్య):** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని చిలుకూరు ఇంద్రేశం అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మండల మహా పడిపూజ కార్యక్రమాన్ని గురు స్వామి నరసింహ గౌడ్ హిరన్ గురు స్వామిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకూరు బాలాజీ ప్రధాని అర్చకులు సి.ఎస్ రంగరాజన్ స్వామి ప్రియ శిష్యుడు పవన్ కుమార్ , పాల్గొని రంగరాజన్ స్వామి మాట్లాడుతూ శబరిమలై యాత్రకు వెళ్తుతున్న స్వాములు సురక్షితంగా తిరిగి రావాలని అన్నారు ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అందరిలో పెరగాలని ఉన్నారు ఆదివారం చిలుకూరు గ్రామ సమీపంలోని ఇంద్రేశం సన్నిధానం నుంచి అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై యాత్రకు వెళ్లిన స్వాములకు గ్రామస్తులు స్వాముల తల్లిదండ్రులు వీడ్కోలు పలికారు. 17,14 వ పడి గురు స్వాములు నరసింహ గురుస్వామి హిరాన్ గురు స్వామి శేకర్ గురు స్వాములతో కలసి బయలుదేరి వెళ్లారు. స్వాములు యాత్రను ప్రశాంతంగా స్వామివారిని దర్శించు కుని రావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంగేరి మల్లేష్, సహదేవ్ గౌడ్ దర్గా నరేందర్, , సుభాష్ గౌడ్ డబ్బా రాములు ముదిరాజ్, గిరిధర్ , పుట్నాల విటల్,దర్గా నరేందర్, సంగేరి కిరణ్, రిపోర్టర్ రాంపల్లి సంతోష్ కుమార్ చారి, పుట్నాల దాస్ గౌడ్, వడ్ల బాల చారి, గౌర యాదగిరి, సంగెరి మల్లేష్, బండారి విక్రమ్ రెడ్డి, అభిలాష్ గౌడ్, వడ్ల రమేష్ చారీ, మధుసూదన్ రెడ్డి,కడుమూరి మల్లా రెడ్డి, మందుల నరేష్, కొయ్యడా శ్రీనాథ్, గోపికాంత్, దర్గా గోపాల్, సన్నిధానం స్వాములు గ్రామస్తులు తల్లిదండ్రులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ ఆరోగ్య అధికారి శ్రీరాములుకు సన్మానం

**చౌటుప్పల్, జనవరి 05 (వార్త వేదిక సూర్య):** సామాజిక ఆరోగ్యాధికారిగా విలువలతో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన బడుగు శ్రీరాములును చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986-87 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో శాలువాలు, పూలమాలలు, మెమెంటోలతో సన్మానించి సన్మాన పత్రం అందజేసి స్వర్ణాభిషేకం గావించారు.

ఈ సందర్భంగా 'జీవనం' అను పుస్తకాన్ని విశ్రాంత ఉపాధ్యాయులు ముటుకులోజు పాండురంగాచారి ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉద్యోగులను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బడుగు యాదగిరి, చేనేత సహకార సంఘ ఉపాధ్యక్షులు బడుగు అంజయ్య, శ్రీ శివభక్త మార్కండేయ దేవస్థానం ధర్మకర్త బడుగు లక్ష్మయ్య, పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు నిమ్మల యాదగిరి, కన్వీనర్ సత్తయ్య, సలహాదారులు ముటుకులోజు అశోక్ కుమార్, ఏనుగు కృష్ణారెడ్డి, బడేటి అశోక్, బాలగోని వెంకటేష్, ఉదరి మోహన్, వెంకట్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి, కందగట్ల ఆనంద్, బొప్పిడి పద్మ, ఎస్ సునీత, సుభాషిని, వనజ, విజిత, అజిత, జనాభాయ్, రాణి , చిట్టిబాబు, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.






## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో
# ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

**మొయినాబాద్, జనవరి 05 (వార్త వేదిక సూర్య):**

వారంతా పూర్వ విద్యార్థులు... 26 ఏండ్ల తరువాత ఒకే వేదిక మీద 35 మంది ఉపాధ్యాయులు...130 మంది పూర్వ విద్యార్థులు కలుసుకుని గురువులకు పాదాభివందం చేసుకుని..పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయతలతో అనురాగాలను పంచుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ మున్సిపాలిటిలో ఉన్న శ్రీ విద్యా అరణ్య ఆవాస విద్యాలయం(శారదా దామం) పాఠశాలలో 1999-2000 బ్యాచ్కి చెందిన 150 మంది పూర్వ విద్యార్థులు 10వ తరగతి పూర్తి చేసి బయటకు వెళ్లారు. 25 ఏండ్ల తరువాత వారు ఒకే వేదిక మీద కలుసుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేసుకోవాలని గత రెండు నెలలుగా శ్రమించి అందరిని సమీకరించారు. ఆదివారం మొయినాబాద్ మండల పరిధిలోని నాగారెడ్డిగూడ గ్రామ రెవెన్యూలో గల ఓ వ్యవసాయ క్షేత్రంలో కన్నుల పండువగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. విద్యా బుద్ధులు చెప్పి గురువులకు ఘనంగా సన్మానం చేసి పాదాభివందనం చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందర్భంగా గురువులతో పాటు పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. 25 ఏండ్ల తరువాత కలుసుకోవడంతో ఒకరిని ఒకరు తమ పూర్వపరాలను తెలుసుకోవడంతో పాటు కుటుంబ వివరాలను... ఉద్యోగ... ఉపాధి... కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రోజంతా ఎంజాయ్ గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాలాల జైపాల్ రెడ్డి, చింతకింది ప్రవీణ్ రెడ్డి, పోలపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఆనంద్ గౌడ్ , శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలకు
# బాహుమతులు అందచేసిన కార్పొరేటర్

**సికింద్రాబాద్, జనవరి 05 (వార్త వేదిక సూర్య):** సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని మారెడ్పల్లి ఎబిఎన్ ఆంధ్రజ్యోతి అద్వరయంలో క్షణాయ్ గార్డెన్స్‌లోని



ముత్యాలమ్మ ముగ్గుల పోటీలకు బహుమతి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఆమె వెంట స్థానిక మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం
# తొర్రూర్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**తొర్రూరు డివిజన్, జనవరి 05, (వార్తా వేదిక సూర్య):** తొర్రూర్ మండల ఉద్యమకారుల ఫోరం టియుఎఫ్ సమావేశం స్థానిక హై స్కూల్ ఆవరణంలో జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు ఆనాపురం వెంకన్న గౌడ్ సమక్షంలో జరగగా ఇట్టి సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల ఉద్యమకారులు పాల్గొని తోరూర్ మండల అధ్యక్షులుగా తాళ్ల



మల్లయ్య గౌడ్ ఉపాధ్యక్షులుగా మన్న వెంకన్న గౌడ్ ప్రతాపని లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి కోదునూరు సుధాకర్ కోశాధికారి మంగళపల్లి నాగరాజు కార్యదర్శి ఎరుపుల వెంకన్న పైన్ల వెంకటయ్య ప్రచార కార్యదర్శి మాలోత్ హుస్సేన్ నాయక్ సాంస్కృతిక కార్యదర్శి పంజాల బుచ్చి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు నరసింహారెడ్డి, కొండ వెంకన్న, మంకాల దేవేందర్, ఎల్లారెడ్డి, పంతం సురేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పావని కంటి ఆస్పత్రి పేద ప్రజలకు
# ఉచిత కంటి ఆపరేషన్లు

**జగిత్యాల జనవరి 5 (వార్త వేదిక సూర్య):** జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 15 మంది కి ఆదివారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు మందులు ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్,మాజీ సర్పంచ్ రమణ రావు,ఆసుపత్రి సిబ్బంది,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# కొత్త మండలాలకు, గ్రామపంచాయతీలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్!

### సుద్దాల మండలం ఏర్పాటుకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహకరించాలి!!

### లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ గ్రేటర్ అధ్యక్షులు రిటైర్డ్ ప్రదనోపాధ్యాలు గూడ రాజబోస్ గౌడ్ టీచర్.



**గుండాల, వార్త వేదిక సూర్య జనవరి 05:** ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల కంటే ముందు 200 కొత్త గ్రామపంచాయతీలు 11 కొత్త మండలాలు ఏర్పాటు కోసం శనివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల యాదాద్రి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో ఆ గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని కొత్త మండలాల ఏర్పాట్లు చోటు కల్పించాలని ఈ విషయం పట్ల ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ గ్రామంలోని అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త మండలం ఏర్పాటు చేస్తామని చివరకు హామీ ఇచ్చిన ఎన్నికల సమయంలో ఆ ప్రభుత్వం రాకపోవడం తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం వల్ల సుద్దాల గ్రామాన్ని కొత్త మండలం ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, గ్రామంలో టీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, సిపిఐ పార్టీలకు చెందిన నాయకులు రాజకీయాల అతితంగా సుద్దాల గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నారు. ఆ గ్రామ ప్రజలతోపాటు చుట్టు ముట్టు గల గ్రామాల ప్రజలు చిరకాల వాంఛను తీర్చాలని ప్రభుత్వానికి కోరుతున్నారు, కొత్త మండలాల ఏర్పాట్లు విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, కుమారస్వామి, మరాఠీ సురేష్,నారాయణ,గడ్డమీది సోమయ్య,కాసం శ్రీనివాస్, అఖిల పక్షం నాయకులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల టోర్నమెంట్

### ఆహ్వానం పలికిన అబ్బాస్ పౌండేషన్ టీం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**మోత్కూర్, వార్త వేదిక సూర్య జనవరి 05:** ఆదివారం గుండాల మండలస్థాయి క్రీడలు వాలీబాల్ కబడ్డి మన ఊరు మన ఆట మన పాట మరియు చాలా సంతోషం ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం.నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ సందర్భంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిది పోటీలు మన తెలుగువారి సాంప్రదాయమని మరియు వాటిని కొనసాగించుట మన బాధ్యత అని తెలియజేశారు. స్కూల్ ఆధ్వర్యంలో క్రీడల టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఆటలు మానసిక ఉల్లాసం ఇవ్వటంతో పాటు శారీరక ధారుడ్యాన్ని ఇస్తాయని , నాయకత్వ లక్షణాలు పెంచుతాయని, ఓడిన వారు క్రుంగి పోకుండా ఓటమి నేర్పిన అనుభవంతో గెలుపు కోసం కష్టపడాలని, గెలుపు ఓటములు ముఖ్యం కాదని , క్రీడా స్ఫూర్తి కలిగి ఉండటం ప్రధానమని, ఆయన తెలిపారు.క్రీడలు ఆడటం వల్ల క్రీడాకారులకు మానసిక ఒత్తులు దూరమవుతాయని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఇలాంటి క్రీడలను ప్రోత్సహిస్తున్న అబ్బాస్ పౌండేషన్ వారిని,కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి నాయకులు చందు, అబ్బాస్ పౌండషన్ మబ్బు మహేష్, చైర్మన్ ,మబ్బు మహేష్ వైస్ ఛైర్మెన్ బత్తిని భరత్ ,యూత్ ఉపాధక్షలు యామగాని చందు కమిటీ సలహాదారులు బండారి రమేష్ ,కమిటీ సలహాదారులు బాకీ పరుశరామ్ యాదాద్రి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,క్యాసగాళ్ల చందు,మదర్ డైరీ చైర్మన్ ,గుడిపాటి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొనిపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పంచాయతీ ఎన్నికలు-బిసిల పాత్రపై అవగాహన సదస్సు

### బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ యూత్ నాయకులు కెమిడి ఉపేందర్



**గుండాల వార్త వేదిక సూర్య 05:** ఆదివారం ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి స్థలం: జెకె ఫంక్షన్ హాల్, ఘట్ కేసర్, హైద్రాబాద్ గుండాల సీతారాం పురం గ్రామం నుండి కెమిడి ఉపేందర్ మాట్లాడుతూ మొట్టమొదట బీసి సోదర సోదరీమణులందరికీ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. కొద్దిరోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగబ్రోతుంది. రాష్ట్రంలో కుల సర్వే దాదాపు పూర్తిగా వచ్చింది. డెడికేటెడ్ కమిషన్ రిపోర్టు రాగానే ఏ క్షణమైనా రాష్ట్ర ప్రభుతవ్వ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించ వచ్చును. మరి ఈ సందర్భగా రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉన్న బిసి ల వ్యూహం ఏమిటి? గతంలో లాగానే అగ్రవర్ణాలకు గులాం గిరి చేస్తూ ఎన్నికలలో సీట్ల కోసం వారిని ప్రాదేయ పడుదామా లేక ఐక్యతతో ఆత్మగౌరవంతో అన్ని జనరల్ సీట్లలో పోటీ చేసి రాష్ట్రంలో మరో రాజకీయ విప్లవమునకు నాంది పలుకుదామా ? తేల్చుకోవాల్సిన సమయమిది. అందుకే ఈ విషయాలను చర్చించి ఒక ప్రణాళిక ను సిద్ధం చేసు కొని రాబోయే కాలంలో పంచాయితీ ఎన్నికల నుంచి పార్లమెంటు ఎన్నికల వరకు జరిగే అన్ని ఎన్నికలలో నిలబడదాము, ఐక్యతతో ముందుకు సాగుదాం ఈ సదస్సు ద్వారా మనకున్న రాజకీయ అవకాశాలు ఎంటి?ఎలా అందుకోవాలి ? అనే విషయాలను తెలుసుకుందాం నాయకత్వ పటిమను, పోరాటస్ఫూర్తిని రగుల్చు కొని విజయమో, వీర స్వర్గమో అనే రీతిలో ఉద్యమిద్దాం.

బిసి బంధువులారా గత 77 సంవత్సరాలుగా బీసీలు సామాజిక న్యాయం, సమానతవ్వ పొంద లేక అన్ని రంగాలలో అణగ ద్రొక్క బడి, వెనుక బడి పోతున్నారు.జనాభాలో 60 శాతం ఉండి రాజకీయ అధికారమునకు దూరమవుతున్నారు.కేంద్ర ప్రభుత్వం ఉద్యగలలో 1993వరుకు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలలో 2008 వరకు రిజర్వేషన్లు లేకపోవడం బీసీలను గోరంగా దెబ్బతీసింది అలాగే రాష్ట్రంలో1973 వరకు రిజర్వేషన్లు లేకపోవడం తీవ్ర అన్యాయానికి గురిచేసింది నేటికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బిసిల వాటా 22 % మాత్రమే ఐ ఐ ఎం మరియు ఎయిమ్స్ లలో బిసి ప్రొఫెసర్స్ వాటా నాలుగు శాతం మాత్రమే ఆర్థిక రంగంలో 10 శాతం మంది అగ్రవర్ణ దనవంతులలో 90 శాతం సంపద కేంద్రీకృతమైనది .టాప్ 1 % దనవంతుల చేతిలో సుమారు41 శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది. భూములు పరిశ్రమలు వ్యాపారాలు వాణిజ్యం అన్ని అగ్రవర్ణాల చేతిలోకి వెళ్ళిపోయాయి. రాజ్యాంగ పిటిక లోని సోషల్ అనే పదానికి అర్థం లేకుండా పోయింది 1993 నుండి ప్రభుత్వాలు అనుసరిస్తున్న పబ్లిక్ సెక్టార్ సంస్థల ప్రైవేటీకరణ వలన ఉన్న ఉద్యోగ అవకాశాలు కూడా బిసిలకు లేకుండా పోయినవి బీసీల బ్రతుకులు ముక్యంగా చదువుతున్న యువత భవిష్యత్తు అగమ్య గోచరంగా మరినది. చదువుకున్న బిసి యువత చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే దినసరి కూలీలుగా మరినారు. లేదా పొట్ట చేత పట్టొకొని విదేశాలకు వలస వెళ్తున్నారు.

అందుకే మా వాటా మాకు కావాలి అని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో వలందాసు ప్రభాకర్ గౌడ్, కళ్ళే మల్లేశ్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కందులు కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో నిర్లక్ష్యం

### కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి : రైతులు

**గుండాల, వార్త వేదిక సూర్య ఆదివారం 05:** ఆదివారం గుండాల రైతు వ్యవసాయ,శాఖల మధ్య సమన్వయలోపం కంది రైతులకు శాపంగా మారుతోంది.అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆలస్యమవుతోంది. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మార్కెట్‌లో రోజురోజుకు కంది ధరలను



వ్యాపారులు తగ్గిస్తుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం నుంచి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు వచ్చినప్పటికీ ప్రక్రియను వేగవంతం చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. దాంతోపాటు ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందనే సమాచారం చాలా మంది రైతులకు తెలియక వ్యాపారులకు తక్కువ ధరకే పంటను విక్రయిస్తున్నారు. మరికొంతమంది కర్ణాటకకు తరలిస్తున్నారు. ప్రభుత్వం ఆదేశాలిచ్చినా..

రైతులు నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్క్‌ఫెడ్ అధికారుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. గతేడాది డిసెంబరు మొదటి వారంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలుపెట్టారు. కందులు కొనుగోలు చేయాలని రైతు లక్ష్యంగా నిర్దేశించారు. గత నెల మార్కెట్‌లో కంది క్వింటా రూ.9 వేల వరకు పలికింది. మార్కెట్ ధరకే రైతుల నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే వారం రోజుల వ్యవధిలోనే ధర రూ.7 వేలకు పడిపోయింది. దాంతో కనీస మద్దతు ధర రూ.7,550తో కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయినా క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మార్క్‌ఫెడ్‌పై ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో రిజిస్ట్రేషన్లు వ్యవసాయశాఖ అధికారులు చేపడుతున్నారు. చాలా మండలాల్లో వ్యవసాయ అధికారులు రిజి స్ట్రేషన్లపై కనీస శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



### వీరశైవ లింగాయత్ లింగ బలిజలను

## ఓబీసీలో చేర్చాలి

**రామన్నపేట: జనవరి 5 (వార్తా వేదిక సూర్య):** వీర శైవ లింగాయత్ లింగ బలిజలను ఓబీసీ లో చేర్చాలని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం రామన్నపేట మండల కేంద్రంలో ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరేశైవ లింగాయత్ లింగ బలిజలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేయాలని ఆయన కోరారు.

ఈ సమా వేశంలోసంఘం జిల్లా అధ్యక్షులు జుడుగుల ఆడవప్ప, పురాణ మఠం మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు మోకాళ్ళ వీరేష్, అమీరి శెట్టి భద్రయ్య, రామ్ శివకుమార్, గోధుమల సంగప్ప, బాపూరి మల్లికార్జున్, ఆళ్ల బాలకృష్ణ, పొగాకు కొండయ్య, ఏనుతుల రమేష్, పల్లం మనోజ్ కుమార్, భద్రప్ప, అన్నపూర్ణ, భాగ్యమ్మ, సరిత, పుష్పమ్మ తదితరులున్నారు.






## భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షుని ఎన్నిక కోసం అభిప్రాయ సేకరణ

**ఆత్మకూర్(ఏం) జనవరి 6(వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు నూతన బూతు కమిటీలు వేయడం జరిగింది క్రియాశీల సభ్యుల అభిప్రాయం సేకరించడం జరిగింది ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలిఖులుగా దంతూరి సత్తయ్య బంధరపు లింగస్వామి జిల్లా ఉపాధ్యక్షులు పన్నా ల చెంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర నాయకులు తుమ్మ ల మురళీధర్ రెడ్డి బొబ్బ ల ఇంద్ర రెడ్డి దయ్యాల కుమారస్వామి తడిసిన మల్ల రెడ్డి ఆంబోజు అంజి, తవిటి రాము రెడ్డి, బండారు సత్యనారాయణ,బండ సోమ్య, నాగం సత్తి రెడ్డి, పరకాల రాంబాబు, ముప్పి డి ప్రవీణ్, సాయి, కే నర్సింహా, కే వెంకటేష్, బూడిద నరసింహ, ఆకుల సత్య, గజ్జెల్లి మధు, మేడి సాగర్, పవన్,లోడి మహేష్, సూరి, గణేష్ రెడ్డి, సుదగాని శ్రీహరి, వాసుదేవు, తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**ఆత్మకూరు( ఎం): జనవరి 6 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రంలోని కల్యాణ లక్ష్మీ లబ్దిదారులకు ప్రభుత్వ విప్ ,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఈ రోజు యాదగిరిగుట్ట పట్టణంలోని వారి క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస



లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్, కట్టేకొల హన్మంతు గౌడ్,బత్తిని ఉప్పలయ్య గౌడ్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎలగందుల శ్రీనివాస్,మల్లారెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు చిత్తర్ల అనిల్, పట్టణ అధ్యక్షులు గుండెగాని కిరణ్ ,కోల మనోజ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ వార్తా వేదిక సూర్య జనవరి 4:**

వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త కాంగ్రెస్ నాయకులు నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో



మృతిచెందగా వారి కుటుంబానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో రూ. 25000/- ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న, సంజీవరెడ్డి, సామ రామిరెడ్డి,ఆరూరి నరసింహ, కొండూరు భాస్కర్,గోపరాజు పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి,పులగూర్ల లింగారెడ్డి,పాలకూర మల్లేశం, చిల్లర స్వామి,సిపిఎం నాయకులు గాజుల ఆంజనేయులు,వెంకటేశం మరియు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

**రామన్నపేట :జనవరి 5 (వార్తా వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003 - 04 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు తోటి బాల్యమిత్రుడు మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన ఎన్ స్వామి మరణించడంతో వారి కుటుంబానికి రూ.20,000/-ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పి సతీష్ కుమార్, ఎన్ లింగస్వామి, కే చంద్ర శేఖర్, పి ఉపేందర్ ,వి రవి, జి శేఖర్, ఎస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.








## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న క్యాలెండర్ ఆవిష్కరణ



**సుద్దాల,వార్త వేదిక సూర్య జనవరి 05 :** ఆదివారం సుద్దాల గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి గుడి ఆధ్వర్యంలో ఆదివారం యాదాద్రి లక్ష్మీ నర్సింహ స్వామి సుద్దాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న, క్యాలెండర్ ఆవిష్కరణ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ను మండల పరిధిలోని సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బడక వెంకన్న మరియు ఉపాద్యాక్షుడు నాయుని కృష్ణ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కో ఆప్షన్ నంబర్ దంతురి మల్లయ్య గౌడ్,సీనియర్ నాయకులు గూడ యాదయ్య గౌడ్, సూదర్శనం యాదగిరి,బిసు భిక్షపతి గౌడ్,నర్సిరెడ్డి, యాదయ్య, విరస్వామి, నర్సిరెడ్డి, నర్సయ్య, లక్ష్మీ నారాయణ,టైగర్ బిక్షం, గూడ నర్సయ్య,ఉప్పలయ్య,గూడ రాములు, వేపా నర్సింహమూర్తి, యూత్ నాయకులు గూడ రవి గౌడ్,యమగాని బాలు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్స్ వియాన్‌ని ఆశీర్వదించిన బ్రాహ్మణపల్లి ఆత్మీయ బంధుమిత్రులు మరియు శ్రేయోభిలాషులు

**గుండాల, వార్త వేదిక సూర్య జనవరి 05:** ఆదివారం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఘనంగా కొండగడప ఫణీశ్వర్- హరిచందన ప్రథమ పుత్రుడు మేఘాన్స్ వియాన్ మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి గ్రామానికి మొత్తం బంతి భోజనం ఏర్పాటు





చేయడం జరిగింది నాయకులు బంధుమిత్రుల మధ్య పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో, ఎన్నెన్నో మరెన్నో జరుపుకోవాలని చెప్పి మరియు ఆయురారోగ్యంగా అష్టైశ్వర్యాలతోటి తులతూగాలని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామినీ ప్రార్థిస్తున్నామని శభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొండగడప శ్రీనివాస్,రామకృష్ణ, సంగీత, సంతోష్ మరియు గ్రామ ప్రజలు ఊట్ల బిక్షం,ముత్యం శ్రీనివాస్, మారోజుసత్తయ్య, రాపోలు అశోక్, పెండెం సత్యనారాయణ, వట్టిపల్లి పరశురాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇది రైతు ప్రభుత్వం - ప్రజా ప్రభుత్వం

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం**

**రైతు భరోసా ఎకరానికి 12000**

**రేషన్ కార్డులు లేని వారికి నూతన రేషన్ కార్డుల జారీ**

**జనవరి 26వ తేదీ నుండి ప్రారంభించడం హర్షదాయకం**

**మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు యమగాని బాలు**



**గుండాల, వార్త వేదిక సూర్య జనవరి 05:** ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రైతు పాలన నడుస్తుందని రైతు భరోసా పథకానికి ఎకరానికి సంవత్సరానికి 12,000, భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సాయం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు లేని తెలంగాణ ప్రజలకు నూతన రేషన్ కార్డుల జారీ చేయడం వంటి కార్యక్రమాలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నాయకత్వంలో జనవరి 26వ తేదీ నుండి ప్రారంభించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న శుభ సందర్భంగా తెలంగాణ ప్రజల తరపున ప్రభుత్వానికి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు యమగాని బాలు ధన్యవాదాలు తెలియజేశారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183





# నాగార్జున సాగర్‌లో వారం రోజుల పాటు గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల శిక్షణ తరగతులు

**ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షీ మరియు తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**దేవరకొండ జనవరి 5 న్యూస్, (వార్త వేదిక సూర్య):** నాగార్జున సాగర్ నియోజక వర్గంలోని విజయ్ విహార్ హోటల్ లో నిర్వహించిన గిరిజన ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షీ గారు మరియు తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి,సహచర ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్, టిపిసిసి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ గారితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలంగాణలో ఆదివాసీ గిరిజనులకు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడం కోసం ఈ తరగతులు నిర్వహిఇస్తున్నారు అని అన్నారు.

అనంతరం డా.మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

భారతదేశం మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, ఆయన మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ రూపురేఖలే మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ గారని కొనియాడారు. దశాబ్ద పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు.

మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు పాసై యావత్ తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేసుకున్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్ గారని కీర్తించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, బాల్ రామ్ నాయక్,ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్,రాజు,బంజార నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళల చిన్నారుల భద్రత ప్రభుత్వాల బాధ్యత

**నల్లగొండ టౌన్, జనవరి 5(వార్తా వేదిక సూర్య):** మహిళల, చిన్నారుల భద్రత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని వీరనారి ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఈరోజు నల్లగొండలోని బాల భవనంలో వీరనారి ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలల హక్కుల సాధనకై బాలల రక్షణకై పోరాడతామన్నారు. మహిళలు, బాలల కు పౌష్టిక ఆహారం అందకపోవడం వలన దేశంలో రక్తహీనతకు గురవుతున్నారని తెలిపారు. పౌష్టికాహారం అందించుటకు ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని అన్నారు. దేశంలో నానాటికి చిన్నారులపై మహిళలపై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆడపిల్లల నిష్పత్తి రోజురోజుకు తగ్గిపోతుందని తెలిపారు. దీనివలన అనేక దుష్ప్రభావాలు సమాజం పై పడుతుందని తెలిపారు. చదువుకున్న మహిళలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. నేడు మద్యం, మత్తు, పదార్థాల వలన యువత పెడ దారి పడుతుందని తెలిపారు. మద్యం వల్లనే అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు.





సోషల్ మీడియా ప్రభావం, విచ్చలవిడిగా వస్తున్న దృశ్యాలు, సీరియల్స్, అశ్లీల సినిమాలతో అనేక ప్రభావాలు మహిళలపై పడి వారికి రక్షణ కరువైందని తెలియజేశారు. వీటిని ప్రభుత్వాలే నియంత్రించాలని కోరారు. ముఖ్యంగా నేడు మహిళలకు జరుగుతున్న అన్యా యాలు, అక్రమాలు, దాడులపై సమగ్రంగా చర్చలు జరగవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లితండ్రులు పిల్లల భవిష్యత్తు పైన, క్రమశిక్షణ పైన మంచి మార్గం నడవడిక పైన బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

నేటి బాలలే రేపటి పౌరులని వారి బంగారు భవిష్యత్తుకు ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు మంజుల, తదితరులు పాల్గొన్నారు.







# గర్భిని స్త్రీల గర్భస్థ శిశు పరీక్షలకు సంబంధించి నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక ఏఎన్‌సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**నల్లగొండ టౌన్, జనవరి 5(వార్తా వేదిక సూర్య):** గర్భిని స్త్రీల గర్భస్థ శిశు పరీక్షలకు సంబంధించి నూతనంగా నిర్మిస్తున్న తాత్కాలిక ఏ ఎన్ సి భవనాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆంటినేటల్ పరీక్షల తాత్కాలిక భవన పనుల నిర్మాణానికి పూజ చేశారు.

గర్భస్థ పరీక్షల నిమిత్తం ప్రతిరోజు ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు , అంతేకాక ప్రసవానికి ముందు ఆసుపత్రిలో చేరే వారు, వారి సహాయకులకు అనువుగా ఉండేందుకుగాను తాత్కాలికంగా ఈ కేంద్రం నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలని ,అంతేకాక సాధ్యమైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు.

అనంతరం మంత్రి ఆసుపత్రిలోని పలు వార్డులను, విభాగాలను పరిశీలించారు. పోస్ట్ నేటల్ వార్డు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు .అలాగే పోస్ట్ నేటల్ వార్డులో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏ సి లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రసవం తర్వాత తల్లి ,బిడ్డల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలు ,ఇతర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ఈ వార్డు ఉపయోగపడుతుందని చెప్పారు. ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఆస్పత్రిలో పనిచేసే పలువురు డాక్టర్లు,స్టాఫ్ నర్సులు, సిబ్బంది ఇతర ప్రాంతాలలో డిప్యూటేషన్ పై పని చేస్తున్నారని తెలుసుకున్న మంత్రి ఆస్పత్రి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలోనే పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా గైనిక్, జనరల్ సర్జన్, స్టాఫ్ నర్సుల కొరతను తీరుస్తామని ఆయన ఆసుపత్రి యాజమాన్యానికి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మంచి సేవలను అందించిన బెస్ట్ డాక్టర్ కు ప్రతినెల 15000 రూపాయల పారితోషకం ఇచ్చే విధంగా ఇది వరకే ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్ఓ డాక్టర్ పొట్ల శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిజిహెచ్ ఇన్చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ వందన,డాక్టర్ స్వరూపా రాణి, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి స్థానిక ఐటిఐ లో నిర్మాణంలో ఉన్న ఏటీసీ కేంద్రాన్ని తనిఖీ చేశారు.



## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును కలిసిన కార్పొరేటర్

**సికింద్రాబాద్ వార్త వేదిక జనవరి 05:**

మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావు గౌడ్ ను ఆదివారం సీతాఫల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ... రాజకీయంలో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఆమె వెంట కరాటే రాజు, దుర్గప్రసాద్ తదితరులున్నారు.





## జాతీయ రహదారి భద్రతపై మాసోత్సవాలు

**నల్లగొండ టౌన్, జనవరి 5(వార్తా వేదిక సూర్య):** చిట్యాల మండలంలోని పంజాభీ దాబా వద్ద నిర్వహించిన జాతీయ రహదారి భద్రతపై మాసోత్సవాలు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.








# డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ ద్వారా ఎంపికైన వారికి వెంటనే స్వాధీనపరచాలి : తుమ్మల వీరారెడ్డి

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్

**నల్లగొండ టౌన్, జనవరి 5(వార్తా వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలో నిర్మించిన 5502 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాల కల్పించి జనవరి 26 నాటికి లబ్ధిదారులకు స్వాధీన పరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సందర్శన కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలో సిపిఎం ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం సుమారు ఎనిమిది వేలకు పైగా నిర్మించి 1000 మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. అనేక చోట్ల అసంపూర్తిగా నిర్మాణాలు జరిగి శిథిలావస్థకు చేరుతున్న పరిస్థితి ఉందని అన్నారు. కొన్నిచోట్ల నిర్మాణాలు పూర్తయి లబ్ధిదారుని ఎంపిక చేసి స్వాధీనపరచకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు పెట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ప్రజలకు పంచకుండా దుర్వినియోగం పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న అసంపూర్తిగా మౌలిక సదుపాయాలు లేకుండా నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు నిధులు కేటాయించి పూర్తిచేసి ప్రజలకు పంచవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన 552 మంది లబ్ధిదారులకు జనవరి 26 నాటికి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం మాట్లాడుతూ.. లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు మాత్రమే స్వాధీన పరచాలని డిమాండ్ చేస్తూ జనవరి 6 నుండి 10 వరకు పెదగడియారం సెంటర్లో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామని తెలిపారు. 15 నుండి 25 వరకు వార్డుల వారిగా లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహిస్తామని జనవరి 26న ప్రభుత్వం పంపిణీ చేయని యెడల ఫిబ్రవరి ఒకటి తర్వాత ఏ రోజు నుండైనా సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి ఆక్రమించి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే స్పందించి మౌలిక సదుపాయాలు పూర్తి చేసి లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ ఎండి సలీం , డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా పోరాట కమిటీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, ఊట్కూరి మధు సూదన్ రెడ్డి, భూతం అరుణ, మారగోని నగేష్ , సీత వెంకటయ్య లబ్ధిదారులు ఎస్కె లతీఫ్ పిచ్చమ్మ సుల్తాన్ నిర్మల సుజాత తదితరులు పాల్గొన్నారు.



## మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కూసుకుంట్ల రాజురెడ్డి

**నల్లగొండ టౌన్, జనవరి 4(వార్తా వేదిక సూర్య):** ప్రాంతీయ రవాణా శాఖ (ఆర్ టి ఎ)నాన్ అఫీషియల్ సభ్యునిగా నియమితులైన కూసుకుంట్ల రాజురెడ్డి ఆదివారం రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత ఉద్యోగిని కంబాలపల్లి రాములుపై అయ్యప్పస్వాముల దాడిని ఖండిస్తున్నాం

**- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్**

**దేవరకొండ జనవరి 5 న్యూస్ (వార్తా వేదిక సూర్య):** దళిత ఉద్యోగిని అవమానపరిచి దాడి చేసినందుకు ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి కెవిపిఎస్ డిమాండ్ పీఏ పల్లి మండలం అంగడిపేట ఎక్స్ రోడ్ లో కెవిపిఎస్ మండల కమిటీ సమావేశంలో కెవిపిఎస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు పేరుకే విజయ్ కుమార్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ గ్రామంలో దళిత ఉపాధ్యాయునిపై జరిగిన దాడిని ఖండిస్తూ వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని లేనియెడల కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేయవలసి వస్తుందని




ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఇక ముందు దళితులపై మరియు ఎస్సీ ఎస్టీ మహిళలపై ఎలాంటి అవమానాలు అత్యాచారాలు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్ అన్నారు ఇలాంటి చర్యలు ఇకముందు జరిగితే ప్రభుత్వంపై అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తెచ్చి దళితులంతా ఏకమై పోరాటాలకు సిద్ధమవుతారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు నల్ల రామస్వామి రావుల యాదయ్య రఘు మా రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో పాల్గొన్నారు

## గుమ్మడవెల్లిలో సంక్రాంతి సందర్భంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

**దేవరకొండ జనవరి 5 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలో గుమ్మడవెల్లి గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా శ్రీ ఆలంపల్లి పాపయ్య బుచ్చమ్మ గార్ల జ్ఞాపకార్థంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య




అతిథులుగా దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అలంపల్లి మురళి బచ్చనబోయిన శ్రీనివాసులు మారం వెంకట్ రెడ్డి గిరి వెంకటయ్య పంగ మల్లయ్య బొడ్డుపల్లి రామకృష్ణ ఆదిరాల రాములు బొడ్డుపల్లి శ్రీనివాసులు పంగ ఆలయ పంగ మల్లేష్ అబ్బనబోయిన విష్ణు పంగ శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ చేసే సైబర్ నేరగాళ్ల పట్ల బీ కేర్‌ఫుల్!

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



**నల్లగొండ టౌన్, జనవరి 5(వార్తా వేదిక సూర్య):** సైబర్ నేరగాళ్ళు స్టాక్ మార్కెట్ లో ఇన్వెస్ట్మెంట్ /పెట్టుబడి పేరుతో మీతో పలు యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి మిమ్మలను ప్రలోభ పెట్టీ మీ బ్యాంకు అకౌంట్ నుండి సర్వం దోచేస్తారు, జాగ్రత్త. ఈలాంటి సంఘటన నల్గొండ 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ కేసు లో ఒక బాధితుడుకి సుమారు 2 కోట్ల రూపాయలు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్మెంట్ చేయించి నకిలి అధిక లాభాన్ని చూపి సైబర్ నేరగాళ్లు మోసగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. కావున ఇలాంటి ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ను ఆసరాగా చేసుకుని చెప్పే మాటలు మరియు పంపే మెసేజ్ లు నమ్మి మోసపోవద్దని, సంఘటన జరిగిన వెంటనే సైబర్ నేరాలపై 1930కి కాల్ చేయడం లేదా https://www.cybercrime.gov.in/ వెబ్సైట్‌లో నమోదు చేయడం లేదా మీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కి వెళ్లి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా ఎస్పి గారు చూచించారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి విధుల్లో చేరే విధంగా ప్రభుత్వం చర్చలు జరపాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

- జనవరి 6న రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్ ముందు ధర్నాలకు పిలుపు
- ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్




**దేవరకొండ జనవరి 5, (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కస్తూరిభ గాంధీ పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్.ఎఫ్.ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రామావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో కేజీబివి పాఠశాలలో సిబ్బంది లేక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. విద్యారంగంలో ఎంతో గొప్ప సేవలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయ మైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.

ఈ సమగ్ర శిక్ష ఉద్యోగులు లేకపోతే అధికారుల పని ప్రభుత్వ పని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టడంతో విద్యావ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ రేషన్ చేస్తామని చెప్పిన మాటలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గుర్తుకు లేవని ప్రశ్నించారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో కలిసి ప్రభుత్వం చర్చలు సఫలంగా జరిపి వారిని విధుల్లోకి చేరే విధంగా ప్రభుత్వ చోరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.పంథాలకు పట్టింపులకుపోయి సమ్మె నిర్వీర్యం చేస్తే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 25 రోజులుగా సమ్మెకు పోవడంతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల చదువుకుంటూ బడిందని ప్రస్తుతం పరీక్షల సమయం విద్యార్థులకు రివిజన్ చేయాల్సిన సందర్భంలో ప్రాక్టికల్స్ షెడ్యూలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వారితో చర్చలు జరపడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతుందని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల మీద ఒత్తిడి తీసుకురావడం కోసం ఎంఈఓ లను ఇన్చార్జిఎస్ఓలను నియమించి సమగ్ర శిక్ష ఉద్యోగులను భయభ్రాంతులకు చేస్తే విద్యార్థుల చదువులు ముందుకు సాగెది ఎలా పంతాలకు పట్టింపులకు పోతే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థుల సంఖ్య డ్రాప్ అవుట్ తగ్గడానికి ప్రధానమైన కారణం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సిబ్బంది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిఆర్పిలు టిఆర్టి లు అందుబాటులో లేకపోవడంతో విద్యా వ్యవస్థ ఫైలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉందని అన్నారు. తక్షణమే వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి విద్యార్థులు నష్టపోకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలకు కార్యచరణ ప్రకటించవలసి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పూజ మంజుల నందిని ఆరాధ్య జాయ్ మౌనిక కల్పన మల్లేశ్వరి విద్యార్థినిలు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ రాష్ట్ర నాయకులు డాక్టర్ యేకుల రాజారావు

**దేవరకొండ జనవరి 5, (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు, బీఎస్పీ ఈసీ మెంబర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ దేయంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విధానాలను మహాపురుషుల ఆశయాలను కొనసాగిస్తున్న మరియు బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి లక్ష్యంగా ఆకాంక్షల కనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గం అదే విధంగా దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలునాయక్ అమలు చేస్తున్న ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి పాల కేంద్రంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి డాక్టర్ యేకుల రాజారావుని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి ,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరజ్ ఖాన్, కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేష్ చౌహన్, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు యేకుల సురేష్ మాజీ సర్పంచులు శ్రీనివాస్ గౌడ్ , రవి , శ్రీరాములు ఉప సర్పంచ్ గంధం సురేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని చంద్రమౌళి, వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.

## అధికారంలోకి వచ్చిన తర్వాత మాటమార్చిన ముఖ్యమంత్రి

**నల్లగొండ టౌన్, జనవరి 5(వార్తా వేదిక సూర్య):** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 27వ రోజుకు చేరింది ,సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు బజ్జీలు వేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ పథకమని దాటవేత ధోరణితో మాట్లాడుతున్నారని, ఎన్నికల ముందు మా వ్యవస్థపైన పూర్తి అవగాహన ఉన్నది అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో నే పరిష్కరిస్తానని మాట ఇచ్చి ఇప్పుడు మాట మారుస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కస్తూర్బా గాంధీ, మండల విద్యా వనరుల కేంద్రం, భవిత సెంటర్, జిల్లా స్థాయి, పాఠశాల స్థాయి, కాంప్లెక్స్ స్థాయి లలో బోధన మరియు విద్యా సంబంధ అనేక రకాల పనులు నిలిచి పోయాయని తక్షణమే విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచు




కొని తక్షణమే పేస్కేల్ లేదా బేసిక్ పే అమలు చేసి సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

27 రోజులుగా వివిధ రూపాలలో నిరసనలను తెలియ జేస్తున్న సరైన స్పందన లేకుండా బెదిరింపు ధోరణిలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ విధంగా స్పందించడం బాధా కరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి మేడి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి, కోశాధికారి పాలడుగు పుష్పలత, సాయిలు, ఉపాధ్య క్షులు వెంకట్, జి.వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత,, సింగం జానకి తదితరులు పాల్గొన్నారు.